నమస్తే తెలంగాణ

ఆదివారం 27 నవంబర్ 2011

## వ్యవసాయ రంగంలో..

# విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఉషారాణి



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఉషారాణి

చేవెళ్ల, నవంబర్ 26 (టీ న్యూస్): వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి ఫుడ్ అండ్ అగ్రిబిజినెస్ స్కూల్ విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఉషారాణి అన్నారు. శనివారం మండల పరిధిలోని ఊరేళ్ల గ్రామ శివారులో ఉన్న ఎస్‌వీవీఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కమిషనర్ ఉషారాణి పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం వ్యవసాయ రంగ పరిశ్రమలలో అగ్రిబిజినెస్ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలున్నాయని తెలిపారు. విద్యార్థులు ప్రైవేటు రంగంలో పనిచేస్తూ కూడా రైతుల అభ్యున్నతికి తోడ్పడాలని విద్యార్థులను కోరారు. వ్యవసాయ సాంకేతిక రంగంలో కూడా అనేక మార్పులు జరుగుతున్నాయని, మార్పులను నిశితంగా పరిశీలిస్తూ విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ఫుడ్ అండ్ అగ్రిబిజినెస్‌ను ప్రైవేట్ రంగంలో స్థాపించినందుకు ఎస్‌వీవీఆర్ విద్యా సంస్థను ఆమె ప్రశంసించారు. ఎస్‌వీవీఆర్ విద్యా సంస్థల కార్యదర్శి డాక్టర్ డబ్ల్యూఆర్ రెడ్డి మాట్లాడుతూ... 2009లో అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభం సమయంలో చెప్పిన విషయాలను గుర్తు చేశారు. తన విజ్ఞాన సంపత్తితో సమాజం, రైతుల శ్రేయస్సు కోసం వైఎస్సార్ తమ కళాశాలకు నాందిపలకాలని సూచించారని వివరించారు. విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ కె. ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ... దేశంలోనే అగ్రిబిజినెస్ కోర్సును ప్రైవేట్ రంగంలో ప్రథమంగా తమ కళాశాలనే ప్రవేశపెట్టిందన్నారు. ఈ అగ్రిబిజినెస్ స్కూల్‌లో మొదటి బ్యాచ్‌లో 8మంది విద్యార్థినీలు, 17మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన విద్యార్థులే ఈ విద్యను అభ్యసించారని గుర్తుచేశారు. మొత్తం 25మంది విద్యార్థులకు ప్రైవేట్ రంగంలో స్వచ్ఛంద సంస్థలలో మంచి మంచి వేతనాలతో కూడిన ఉద్యోగాలు లభించాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో 'గ్రామీణ ఉపాధి హామీ పథకం – వ్యవసాయంపై ప్రభావం' అంశంపై తమ కళాశాల, తమ స్కూల్ ప్రాజెక్టు తయారు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మొదటి బ్యాచ్‌లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ఉషారాణి చేతుల మీదుగా పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాలా చైర్మన్ సమ్మిడి వీరారెడ్డి, రాంరెడ్డి, మాలతీ, గురువారెడ్డి, సత్యనారాయణ, జయరాంరెడ్డి, శ్రీనివాస్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్ర జ్యోతి Date 27/11/2011

# వ్యవసాయ రంగం అభివృద్ధికి కృషి చేయాలి



సర్టిఫికెట్‌ను అందజేస్తున్న ఉషారాణి

–రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఉషారాణి

చేవెళ్ల: వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్ విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ ఉషారాణి అన్నారు. మండల పరిధిలోని ఊరెళ్ల గ్రామ శివారులోగల ఎస్‌వీవీఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ కళాశాలలో శనివారం అగ్రి బిజినెస్ స్కూల్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో మొక్కలు నాటారు. (ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్) పాబ్స్‌లో ఉత్తీర్ణులైన మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆమె పట్టా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయ రంగ పరిశ్రమలో అగ్రి బిజినెస్ చదివిన విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలున్నట్లు తెలిపారు. వ్యవసాయ సాంకేతిక రంగంలో అనేక మార్పులు జరుగుతున్నట్లు, ఈ మార్పులను నిశితంగా పరిశీలిస్తూ వ్యవసాయ రంగంపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఎస్‌వీవీఆర్ కళాశాల కార్యదర్శి రాంపుల్లారెడ్డి(ఐఏఎస్) మాట్లాడుతూ వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలా విద్యార్థులు కృషి చేయాలని ఆయన కోరారు. ఎస్‌వీవీఆర్ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని హంగులతో కూడిన అగ్రి బిజినెస్ స్కూల్ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తమ కళాశాలను ఊరెళ్లలో స్థాపించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీవీఆర్ విద్యాసంస్థల చైర్మన్ సమ్మిడి వీరారెడ్డి, ఎస్ రాంరెడ్డి, మాలతి, గురువారెడ్డి, వీవీ సత్యనారాయణ, జయ రాంరెడ్డి, ఏకే శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త Date 27/11/2011

# రైతులకు విద్యార్థులు తోడ్పాటునందించాలి



విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న వ్యవసాయశాఖ కమిషనర్ ఉషారాణి

**చేవెళ్లరూరల్, నవంబరు 26, ప్రభాతవార్త:** వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులను నిశితంగా పరిశీలిస్తూ రైతుల అభ్యున్నతికి విద్యార్థులు తోడ్పాటునందించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ ఉషారాణి పేర్కొన్నారు. శనివారం చేవెళ్ల మండలం ఊరెళ్ల గ్రామంలో గల ఎస్‌వివిఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో గల ఫుడ్ అండ్ అగ్రిబిజినెస్‌స్కూల్ మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వ్యవసాయశాఖ కమిషనర్ ఉషారాణీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఆమె పట్టాలను అందచేశారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులను అందిపుచ్చుకుని రైతుల అభివృద్ధికి ఫుడ్ అండ్ అగ్రిబిజినెస్ స్కూల్ విద్యార్థులు తమవంతు పాత్ర పోషించాలన్నారు. ప్రస్తుత వ్యవసాయరంగ పరిశ్రమలలో అగ్రి బిజినెస్ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు వున్నాయన్నారు. విద్యార్థులు ప్రైవేట్‌రంగంలో పనిచేఉస్తూ కూడా రైతుల శ్రేయస్సుకోసం అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలన్నారు. కళాశాల కార్యదర్శి డాక్టర్ ఆర్‌రెడ్డి, డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడుతూ దేశంలోనే అగ్రి బిజినెస్ కోర్సును ప్రథమంగా ప్రైవేట్‌రంగంలో స్థాపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వీరారెడ్డి, రామిరెడ్డి, మాలతి, గురువారెడ్డి, వివి సత్యనారాయణ, జయరాంరెడ్డి, ఎకె శ్రీనివాస్, ఎడిఎ బిక్షం, ఎడి సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు Date 27/11/2011




విద్యార్థులకు పట్టా ప్రదానం చేస్తున్న ఉషారాణి

# వ్యవసాయంలోనూ సాంకేతిక విప్లవం అవసరం

## రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్

చేవెళ్లరూరల్, నవంబరు 26 (న్యూస్‌టుడే): వ్యవసాయరంగం అభివృద్ధి దిశలో సాగేందుకు విద్యార్థులు తమవంతు కృషి చేయాల్సిన అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ ఉషారాణి అన్నారు. ఊరెళ్ల శివారులోగల ఎస్‌వీవీఆర్ ఎడ్యుకేషన్ సొసైటీలో ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్(ఫ్యాబ్స్) మొదటి స్నాతకోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరై మొదటి బ్యాచ్ విద్యార్థులకు పట్టాలను ప్రదానం చేశారు. ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని తెలిపారు. అన్ని రంగాల్లో సాంకేతిక విప్లవం వస్తున్నట్లుగా వ్యవసాయరంగంలో కూడా రావాలన్నారు. ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం దొరకాలంటే వ్యవసాయశాఖలో ఇంజినీర్ల అవసరం ఉందన్నారు. విద్యార్థుల ఆవిష్కరణలు రైతులందరికీ ఉపయోగపడేలా ఉండాలన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఆహారధాన్యాల కొరతను ఎదుర్కోవాలంటే వ్యవసాయంలో సమూలమైన మార్పులు రావాలన్నారు. విద్యార్థులు ప్రైవేటు రంగంలో పనిచేస్తూనే రైతుల శ్రేయస్సుకోసం పాటుపడాలని తెలిపారు. కళాశాల కార్యదర్శి డా. రాంపుల్లారెడ్డి, విద్యాసంస్థల డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, ఛైర్మన్ సమ్మిడి వీరారెడ్డి, రామిరెడ్డి, మాలతి, గురువారెడ్డి, సత్యనారాయణ, జయరాంరెడ్డి, శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్ర ప్రభ

Date 27/11/2011

# అట్టహాసంగా ఫ్యాబ్స్ స్నాతకోత్సవం




డిగ్రీ పట్టా అందజేస్తున్న దృశ్యం, ప్రసంగిస్తున్న వ్యవసాయ శాఖ కమిషనర్ ఉషారాణి (ఇన్‌సెట్‌లో)

**చేవెళ్లరూరల్, నవంబర్ 26 (కెఎన్ఎన్):** చేవెళ్లలోని ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్ స్నాతకోత్సవం అట్టహాసంగా జరిగింది. వ్యవసాయ శాఖ కమిషనర్ వి.ఉషారాణి ముఖ్య అతిథిగా హాజరై డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. చేవెళ్లలోని ఎస్‌వివిఆర్ విద్యా సంస్థలోని ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్(ఫ్యాబ్స్) లో మొదటి స్నాతకోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వ్యవసాయ రంగ అభివృద్ధికి ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్ విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని అన్నారు. వ్యవసాయ రంగ పరిశ్రమల్లో అగ్రి బిజినెస్ విద్యార్థులకు మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. వ్యవసాయ సాంకేతిక రంగంలో కూడా అనేక మార్పులు జరుగుతున్నాయని, ఈ మార్పులను నిశితంగా పరిశీలించి విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. విద్యా సంస్థల ఛైర్మన్ సమ్మిడి వీరారెడ్డి, ఎస్.రామిరెడ్డి, మాలతి, గురువారెడ్డి, సత్యనారాయణ, జయరామిరెడ్డి, ఎ.కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయరంగ అభివృద్ధికి కృషిచేయాలి

- వ్యవసాయశాఖ కమిషనర్ ఉషారాణి
- ఫ్యాబ్స్ ప్రథమ స్నాతకోత్సవంలో విద్యార్థులకు పట్టాల ప్రదానం



ఫ్యాబ్స్ ప్రథమ స్నాతకోత్సవంలో మాట్లాడుతున్న ఉషారాణి



మొదటి బ్యాచ్ విద్యార్థులతో వ్యవసాయశాఖ కమిషనర్, కళాశాల యాజమాన్యం

చేవెళ్ల రూరల్, న్యూస్‌లైన్:

నాణ్యమైన పంటలు, ఆహార ఉత్పత్తుల మార్కెటింగ్‌లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సాధించేలా ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ స్కూల్ (ఫ్యాబ్స్) విద్యార్థులు కృషి చేయాలని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ ఉషారాణి ఉద్బోధించారు. చేవెళ్ల మండలం ఊరెళ్ల సమీపంలోని ఎస్‌వీవీఆర్ విద్యాసంస్థలోని ఫ్యాబ్స్‌లో శనివారం జరిగిన ప్రథమ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. విద్యార్థులు తాము నేర్చుకున్న పరిజ్ఞానాన్ని వ్యవసాయ రంగ అభివృద్ధికి, రైతుల అభ్యున్నతికి దోహదపడేలా కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ వ్యవసాయరంగ పరిశ్రమలలో అగ్రి బిజినెస్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు విరివిగా ఉన్నాయని చెప్పారు. వ్యవసాయ రంగ అభివృద్ధే లక్ష్యంగా ఫ్యాబ్స్ ఏర్పాటు చేసిన ఎస్‌వీవీఆర్ విద్యాసంస్థలను కమిషనర్ అభినందించారు. విద్యాసంస్థల కార్యదర్శి, ఐఏఎస్ డాక్టర్ డబ్ల్యుఆర్.రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ, 2009లో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి చేతుల మీదుగా విద్యాసంస్థలను ప్రారంభించామని తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం కళాశాలను ఏర్పాటు చేసినందుకు వైఎస్ఆర్ హర్షం ప్రకటించారన్నారు. దేశంలోనే ప్రప్రథమంగా అగ్రి బిజినెస్ కోర్సును ప్రైవేటు రంగంలో స్థాపించిన ఘనత తమకే దక్కిందన్నారు. ఈ కోర్సులో మొదటి బ్యాచ్‌లో ఉత్తీర్ణులైన 25మంది ప్రస్తుతం ప్రైవేటు, ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలలో ఉన్నత స్థానాల్లో ఉన్నారని వివరించారు. నాణ్యమైన బోధనతో పాటు పరిశోధనలకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో గ్రామీణ ఉపాధి హామీ పథకం-వ్యవసాయంపై ప్రభావం అనే అంశంపై ప్రాజెక్టు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ కె.ప్రతాప్‌రెడ్డి, చైర్మన్ ఎస్.వీరారెడ్డి, ప్రొఫెసర్లు గురువారెడ్డి, సత్యనారాయణ, జయరాంరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు పట్టాల ప్రదానం

ఫ్యాబ్స్ ప్రథమ స్నాతకోత్సవం సందర్భంగా మొదటి బ్యాచ్ విద్యార్థులకు వ్యవసాయశాఖ కమిషనర్ ఉషారాణి చేతుల మీదుగా పట్టాలు ప్రదానం చేశారు. అనంతరం ఆదర్శ రైతులు, ప్రైవేటు కంపెనీలతో కలిసి వ్యవసాయ శాస్త్రవేత్తలు చర్చా కార్యక్రమం నిర్వహించారు.